క్లుప్తంగా

పుస్తకావిష్కరణ



పున్నం చందర్‌ను సన్మానిస్తున్న కవులు

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతుశాస్త్రం అధ్యాపకుడిగా పనిచేస్తున్న నాగమల్ల పున్నంచందర్ రచించిన త్రిపద చూర్ణం పుస్తకాన్ని జిల్లా కేంద్రంలో జరిగిన భవానీ సాహిత్య వేదికపై ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా పున్నంచందర్‌ను ప్రముఖ కవి వైరాగ్యం ప్రభాకర్, కవి, రచయిత మల్లిక్, హాస్యబ్రహ్మ శంకర్‌నారాయణ ఘనంగా సన్మానించారు. .

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి



మాట్లాడుతున్న వెలమ కులస్తులు

వీణవంక: వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వీణవంక వెలమ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బేతిగల్ గ్రామంలో ఆదివారం మాట్లాడారు. ఎమ్మెల్యే పదవిలో ఉండి దూషించడం తగదని, నోరు అదుపులో పెట్టుకోవాలని, శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో వెలమ సంఘం మండల అధ్యక్షుడు పాపారావు, ఉపాధ్యక్షులు రవీందర్‌రావు, సంపత్‌రావు, ప్రధాన కార్యదర్శి వీరంనేని సంపత్‌రావు, గొట్టిముక్కుల సంపత్‌రావు, తక్కపల్లి సంపత్‌రావు, గొట్టిముక్కుల రాజేశ్వర్‌రావు, కొక్కిరాల శ్రీనివాస్‌రావు, వేణుగోపాల్‌రావు, స్వామి, రాజేశ్వర్‌రావు, రంగారావు, యుగేందర్‌రావు, మాసాడి చొక్కరావు, జీడిపెల్లి రాజేశ్వర్‌రావు, ఆగారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల ఎదుట తల్లిదండ్రుల ఆందోళన



ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

హుజూరాబాద్: పట్టణంలో ఓ ప్రైవేటు విద్యాలయాన్ని తిరిగి కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆదివారం పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. విద్యా సంవత్సరం చివరిలో విద్యాలయ భవనాన్ని ఖాళీ చేయాలంటూ ఎంఈవో ఆదేశాలు ఇవ్వడంతో విద్యార్థులు వేరే పాఠశాలలో చదవలేక మానసికంగా ఇబ్బంది పడతారని, పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని, అధికారులు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు.

అవార్డుకు ఎంపిక



అవార్డు అందుకుంటున్న ప్రసాద్

హుజూరాబాద్: పట్టణంలోని వివేకవర్ధిని పాఠశాల ట్రెయిల్‌బ్లేజర్ అవార్డుకు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో బ్రెయిన్‌ఫీడ్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఐదో ఎడిషన్ కార్యక్రమంలో భాగంగా సంస్థ ప్రతినిధులు అవార్డు ప్రదానం చేశారని పేర్కొన్నారు.

బస్టాండ్ ఉన్నా నిరుపయోగమే

- మానకొండూర్ ప్రయాణ ప్రాంగణంలో నిలవని ఆర్డినరీ బస్సులు
- ఆర్టీసీ అధికారుల ఆదేశాలు బేఖాతరు
- మెయిన్ రోడ్డు మీదుగా వెళ్తున్న వైనం



మానకొండూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్

మానకొండూర్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్డినరీ బస్సులు ఆగేలా గతంలో ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకున్నా, ఏదో ఒకటి రెండు రోజులు బస్సులు నిలిపినట్టే నిలిపారు. ఆ తర్వాత పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. బస్సులు ఆగాకుండానే వెళ్తున్నాయి. ఈసారి అలా కాకుండా బస్సులు కచ్చితంగా నిలిపేలా అధికారులు చర్యలు చేపట్టారు. బస్టాండ్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఇటీవల విద్యుత్‌శాఖకు ఆర్టీసీ అధికారులు బకాయి చెల్లించారు. బస్సులు బస్టాండ్‌లో ఆగేలా ఆర్టీసీ సిబ్బందిని నియమించారు. సిబ్బందిని ఏర్పాటు చేసి నాలుగు రోజులు అవుతున్నా బస్సులు మాత్రం బస్టాండ్‌లోనికి రావడం లేదు, ఆగడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో ఆర్టీసీ అధికారుల ఆదేశాలను ఆర్టీసీ డ్రైవర్లు బేఖాతరు చేస్తున్నారు.

రూ.20 లక్షలతో నిర్మాణం

కొన్నేళ్ల క్రితం ప్రయాణికుల సౌకర్యార్థం రూ.20 లక్షలతో బస్టాండ్ నిర్మించారు. మరుగుదొడ్డి, విద్యుత్ సౌకర్యం, రెండు గదులను ఏర్పాటు చేశారు. బస్టాండ్‌కు అప్పట్లో ప్రయాణికులు చాలా తక్కువగా వచ్చే వారు. పల్లెమీద ఉన్న బస్టాప్ వద్ద నుంచే ప్రభుత్వ కార్యాలయాలకు అధికారులు, సిబ్బంది, కళాశాలకు విద్యార్థులు అనేక ఇబ్బందుల మధ్య వచ్చి వెళ్లేవారు. కారణాలు ఏంటో తెలియదు కానీ బస్సులు అప్పుడప్పుడు ఒకటి రెండు రోజులు వచ్చినట్టే వచ్చి మళ్లీ ఆగకుండానే బస్టాండ్ ముందు ఉన్న మెయిన్ రోడ్డు గుండా వెళ్లేవి. ప్రస్తుతం బస్టాండ్ చుట్టూ ఓ కాలనీ, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కావడంతో వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారి సంఖ్య, కళాశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య పెరిగింది. వీరంతా పల్లెమీద బస్టాండ్ వరకూ నడుచుకుంటూ వెళ్లి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. గతంలో బస్టాండ్ అవసరం నామమాత్రం,ప్రస్తుతం ప్రయాణికులకు కీలకంగా మారింది. బస్టాండ్‌లోకి బస్సులు వస్తే ప్రయాణికులకు, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే, ఉద్యోగులు, సిబ్బందితో పాటు ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగు రోజులైనా...

హుజూరాబాద్, గద్దపాక, కొండపల్కల, ఎరడపల్లి, అర్కండ్లకు ఆర్డీనరీ బస్సులు మానకొండూర్ మీదుగా వెళ్తున్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో నిర్మించిన బస్టాండ్ వద్ద కాకుండా బస్సులు పల్లెమీద బస్టాప్ వద్ద ఆగుతున్నాయి. నాలుగు రోజుల క్రితం ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌లో బస్సులు నిలిపేలా ఆర్టీసీ సిబ్బందిని నియమించినా బస్సులు వస్తలేవు, ఆగటంలేదు. బస్టాండ్ ముందు ఉన్న మెయిన్ రోడ్డు నుంచే ఆగకుండా వెళ్తున్నాయి. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నా ఫలితం లేకపోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

> **చర్యలు చేపట్టాం**
>
> మానకొండూర్ ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగంలోకి తెస్తాం. బస్టాండ్‌లో బస్సులు ఆగేలా చర్యలు చేపట్టాం. ముందుగా ఆర్డినరీ బస్సులు ఆగేలా ఆ తర్వాత ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా చూస్తాం.
>
> – విజయ మాధురి, ఆర్టీసీ డీఎం

వాకర్స్ అసోసియేషన్లకు గుర్తింపు



సుల్తానాబాద్ వాకర్స్ సంఘానికి గుర్తింపు పత్రాన్ని అందజేస్తున్న ఎల్లాగౌడ్

కరీంనగర్‌స్పోర్ట్స్: వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 ఏరియాకు అనుబంధంగా ఆదివారం కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని పలు వాకర్స్ అసోసియేషన్‌లకు గుర్తింపు సర్టిఫికెట్ అందజేశారు. ఏరియా కోఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గవర్నర్ పచ్చిమట్ల ఎల్లాగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన వాకర్స్ అసోసియేషన్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్, భారతి, బుర్ర జగదీశ్వర్ గౌడ్, గొట్టిముక్కుల రవీందర్‌రెడ్డి, గుడిపాటి రమణారెడ్డి, బైరగోని రవీందర్‌గౌడ్, మంద శ్రీనివాస్‌గౌడ్, చాడ రవీందర్ రెడ్డి, పెంచాలా కిషన్, దాసరి అశోక్, గంగా తిరుపతి, వెంకటరెడ్డి, పెగడ పరశురామ్, ఎల్లె రాజు తదితరులు పాల్గొన్నారు.

'గురుకుల' సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న హరిబాబు, తదితరులు

హుజూరాబాద్: గురుకుల పాఠశాలల్లోని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబు కోరారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నవంబర్ 30 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు నిర్వహించిన గురుకుల బాట కార్యక్రమం ఆదివారంతో ముగిసిందన్నారు. గురుకులాల్లో అనేక సమస్యలున్నాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కనీస వసతులు కల్పించకపోవడం బాధాకరమని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు హరీష్ వర్మ, అనిల్,భరత్,అరవింద్, శ్రీకాంత్,కౌశిక్,హరీష్,సాగర్,భూపతి,పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న నాయకులు

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్‌లో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కూతురు శ్రీపతిరెడ్డి, అనారోగ్యంతో మృతి చెందిన కాంతాల పుష్పలత కుటుంబాలను రెడ్డి ఐక్యవేదిక సంఘం నాయకులు ఆదివారం పరామర్శించారు. రెడ్డి సంఘం మృతుల కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. పరామర్శలో రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు వంటకాల సంపత్‌రెడ్డి, కాటం సంపత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కొండాల్‌రెడ్డి, నాయకులు సంది రాజిరెడ్డి, సంపత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేత



సైదాపూర్: సైదాపూర్ పురుషుల పొదుపు సమితి సభ్యులు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఆదివారం సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్‌గౌడ్ బీమా చెక్కులు అందజేశారు. మృతులు వేముల ప్రభాకర్, పాడిశెట్టి రాజయ్య, గూళ్ల శ్రీనివాస్ కుటుంబాలకు పొదుపు సమితి నుంచి బీమా చెక్కులు అందజేశారు. పర్యవేక్షకుడు కిషోర్, ఉపాధ్యక్షుడు మారుతి, సభ్యుడు పైడిపల్లి రమేశ్, పర్శరాములు, శ్రీధర్, శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, ఘణకుడు వీరన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రెడ్డి సంఘం



శంకరపట్నం: మెట్‌పల్లి రెడ్డి సంఘం కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాడ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మందాడి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా నాగెల్లి చంద్రారెడ్డి, కోశాధికారిగా పాకాల రాజిరెడ్డి, సభ్యులుగా లింగాల సంజీవరెడ్డి, కాసుగంటి చంద్రారెడ్డి, మాడ శ్రీకాంత్, వంగల సుభాష్‌రెడ్డి, నాగెల్లి తిరుపతిరెడ్డి, మందాడి రాజిరెడ్డి ఎన్నికయ్యారు.

ఎమ్మార్పీఎస్ గంగాధర కమిటీ



గంగాధర: ఎమ్మార్పీఎస్ గంగాధర కమిటీని ఆదివారం సభ్యులు సమావేశమై ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగాధర రవి, అధికార ప్రతినిధిగా దోమకొండ అనిల్, ఉపాధ్యక్షుడిగా బొడ్డు రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శిగా పొత్తూరి వినయ్, మండల కార్యదర్శిగా దోమకొండ నరేశ్, సంయుక్త కార్యదర్శిగా గంగాధర మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో చిలుముల రాజయ్య, దండు అంజయ్య, తడగొండ శంకర్, గంగాధర రఘు, గుంటుకు జితేందర్, బెజ్జంకి నరేష్ పాల్గొన్నారు.

నియామకం



మానకొండూర్: మండల కేంద్రంలో ఆదివారం మున్నూరుకాపు సంఘం ఎన్నికలు నిర్వహించారు. గ్రామ సంఘం అధ్యక్షుడిగా వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఆకుల రాజు, రమేశ్‌పటేల్, ప్రధానకార్యదర్శిగా గడ్డం రవీందర్, కోశాధికారిగా కొట్టె వేణు ఎన్నికైనట్లు ప్రకటనలో తెలిపారు.



హుజూరాబాద్: మండలంలోని రంగాపూర్ గ్రామంలో నివాస గృహాల మధ్య ఖాళీ స్థలంలోకి మురుగునీరు చేరుతోంది. దీంతో దుర్వాసన వెలువడుతోందని, దోమలు వృద్ధి చెందుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రోగాలబారిన పడే అవకాశం ఉందని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారులు
టి. సునీత, ఎంపీడీవో, హుజూరాబాద్, సెల్ నం. 9989930709

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



చొప్పదండి: అరవింద్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం రాజిరెడ్డి

చొప్పదండి: పంజాబ్‌లో ఈ నెల 11వ తేదీ నుంచి జరిగే ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు అండర్– 17 విభాగంలో తెలంగాణ జట్టుకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎ. అరవింద్ ఎంపికైనట్టు హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి తెలిపిఆదివారం అభినందించారు. పోటీల్లో పాల్గొనేందుకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణ ఆర్థికసాయం చేశారు. టీచర్లు జలపతి, పుష్పలత, శ్రీవిద్య పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలు ప్రారంభం



పరిచయం చేసుకుంటున్న సారయ్య

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో మండల స్థాయి సీఎం కప్ పోటీలను ఎంపీడీవో, మండల మెంబర్ కన్వీనర్ టి.సునీత, ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సారయ్య ఆదివారం ప్రారంభించారు. అథ్లెటిక్స్, కబడ్డీ, ఫుట్‌బాల్, ఖోఖో, వాలీబాల్, యోగా పోటీల్లో తొలిరోజు ఖోఖో పోటీలు జరిగాయన్నారు.

తెలంగాణ హాకీ జట్టు మేనేజర్‌గా చెల్పూర్ పీడీ

హుజూరాబాద్: జాతీయ స్థాయి అండర్–14 గర్ల్స్ హాకీ టోర్నమెంట్ తెలంగాణ జట్టుకు మేనేజర్‌గా చెల్పూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో పీడీగా పనిచేస్తున్న చిరుత శ్రీనివాస్ ఎంపికైనట్టు హెచ్‌ఎం అనురాధ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మధ్యప్రదేశ్‌లో ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు టోర్నమెంట్ జరగనుందని, జాతీయ స్థాయి హాకీ జట్టుకు మేనేజర్‌గా ఎంపిక కావడం పట్ల టీచర్లు హర్షం వ్యక్తం చేశారు.

పరిశీలకుడిగా ఎంపిక

చిగురుమామిడి: జాతీయస్థాయి సైన్స్‌ఫేర్ పోటీల పరిశీలకుడిగా సైన్స్‌మాస్టర్ బాషబత్తిని ఓదెలుకుమార్ ఎంపికయ్యారు. చిగురుమామిడిలో ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. జాతీయస్థాయి టాలెంట్ పోటీల్లో విద్యార్థుల ఎంపిక కోసం ఈనెల 25న హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ, ఘట్‌కేసర్‌లో జరుగనున్న విద్యార్థి విజ్ఞాన్ మంతన్ టాలెంట్ పోటీల్లో పాల్గొననున్న 128 మంది విద్యార్థుల్లో పది మందిని ఎంపిక చేయనున్నారు. పరిశీలకుడిగా ఎంపికై నందుకు డీఈవో జనార్దన్ రావు, ఉపాధ్యాయులు కుమార్, అశోక్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



కేక్ కట్‌చేస్తున్న కొయ్యడ కమలాకర్‌శ్రీదేవి దంపతులు

మాజీ కౌన్సిలర్ జన్మదిన వేడుకలు

హుజూరాబాద్: పట్టణంలో ఆదివారం మాజీ కౌన్సిలర్ కొయ్యడ కమలాకర్‌శ్రీదేవి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికశ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రజలతో మమేకమవుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ పాలకవర్గానికి తెలియజేస్తూ వార్డు అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్‌రెడ్డి, అపరాజ ముత్యంరాజు, మొలుగూరి పూర్ణచందర్, రమాదేవి, లావణ్య, సుశీల, మంజుల, సృజన, జీవిత, నాయకులు శంతన్‌రెడ్డి ఉన్నారు.

నేడు రిలే నిరాహారదీక్ష

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం అంబేడ్కర్ చౌరస్తాలో సోమవారం ఇళ్ల స్థలాల కోసం రిలే నిరాహారదీక్ష చేపడుతున్నామని యువజన సమితి అధ్యక్షుడు మోరె గణేశ్ తెలిపారు. మొలంగూర్ గ్రామం సర్వే నంబర్ 703, 378లోని ప్రభుత్వ భూమిని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్‌చేస్తూ చేపట్టే దీక్షకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పాల్గొనాలని కోరారు.

అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు

హుజూరాబాద్: మండలంలోని రంగాపూర్, సిర్సపల్లి గ్రామాల శివారులోని పాండవులగుట్ట నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే ఫిర్యాదుతో తహసీల్దార్ కనకయ్య ఆదేశాలతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌రెడ్డి ఆదివారం గుట్ట పరిసరాలను పరిశీలించారు. అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని ఇద్దరిపై ఆదివారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం వేణు, మండలంలోని గంగ్రపల్లి గ్రామానికి చెందిన గాదె కుమారస్వామిపై కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.



ఇల్లందకుంట: సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 పదో తరగతి విద్యార్థులు



చిగురుమామిడి: ఇందుర్తి జెడ్పీహెచ్‌ఎస్ 2003-04 పదో తరగతి విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

మానకొండూర్/చిగురుమామిడి/ఇల్లందకుంట: మానకొండూర్ మండలం కొండపల్కల పాఠశాల 1997–98, చిగురుమామిడి మండలం ఇందుర్తి, ఇల్లందకుంట మండలం సిరిసేడు జెడ్పీహెచ్‌ఎస్ 2003–04 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్కూల్ ఆవరణల్లో నిర్వహించిన వేడుకలో అందరూ ఒక్కచోట చేరి ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను సన్మానించారు. సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఇందుర్తి కార్యక్రమంలో టీచర్లు రమణయ్య, రమేశ్, రవి, సమ్మిరెడ్డి, రమేశ్, సుధాకర్‌రెడ్డి, ఎండీ ఖలీలొద్దీన్, నారాయణ, సత్యనారా యణ, రవీందర్‌రెడ్డి, అన్నపూర్ణ, పూర్వ విద్యార్థులు అందె చందు, రమేశ్, వి. కిషోర్, స్వామి, తిరుపతి, సదానందం, రఫీక్, రేణుక, అంజలి, ఝాన్సీ, గుడికందుల దేవదాను, రమాదేవి, జ్యోతి, సిరిసేడు కార్యక్రమంలో టీచర్లు మధునయ్య, లక్ష్మయ్య, జగన్మోహన్ రెడ్డి, తిరుపతి, సర్వోత్తమ్‌రెడ్డి, వేణు, శ్రీను, పూర్వ విద్యార్థులు నహీంపాషా, సురేశ్ సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేశ్, గణపతి, రాజు,రాములు, మహేందర్, స్వర్ణలత, మాలతి, రజిత, మమత పాల్గొన్నారు.



మానకొండూర్: కొండపల్కల 1997-98 పదో తరగతి విద్యార్థులు